


# మూడు జిల్లాల్లో సీఎం
# రేవంత్ రెడ్డి పర్యటన



**హైదరాబాద్ ఫిబ్రవరి24,(నవభూమి న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మూడు జిల్లాల్లో పర్యటించనున్నారు. నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నరేంద్రరెడ్డి తరఫున ప్రచారం నిర్వహిస్తారు. ఈ రోజు ఉదయం 11 గంటలకు నిజామాబాద్ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు మంచిర్యాలకు చేరుకుని ప్రచార సభలో ప్రసంగిస్తారు. సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ సభలో మాట్లాడతారు. గతంలో ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్సీ ఎన్నికల జరిగినప్పుడు కాంగ్రెస్ ప్రతిపక్షంలోఉన్నా జీవన్ రెడ్డి గెలిచారు. ఈ సారి పార్టీ అధికారంలో ఉన్నందున సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని గెలిచితీరాలని ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ముఖ్యమంత్రితోపాటు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, జిల్లాల మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజా నర్సింహ, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండ సురేఖ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. సభలకు పట్టభద్రులు భారీగా తరలి రావాలని టీపీసీసీ పిలుపిచ్చింది. కాగా కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్మాత్మకంగా తీసుకున్నారు. సిటింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి తరఫున స్వయంగా ప్రచారం చేపట్టనున్నారు. సోమవారం ఒక్కరోజే ఏకంగా మూడు జిల్లాలు పర్యటించి ప్రచార సభల్లో పాల్గొంటున్నారు. ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి ఉదయం 11.30 గంటలకు నిజామాబాద్‌కు చేరుకుని అక్కడి ప్రచార సభలో పాల్గొననున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు మంచిర్యాలకు చేరుకుని అక్కడి ప్రచార సభలో మాట్లాడతారు. సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తారు. ఈ మూడు జిల్లాల్లో సభలను ఆయా జిల్లాలకు చెందిన పట్టభద్రులు, కార్యకర్తలతో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ గెలుపు కోసం నాలుగు ఉమ్మడి జిల్లాల మంత్రులు, ఇన్‌చార్జ్ మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి సైతం దిగనుండటంతో ఎన్నిక రసవత్తరంగా మారింది.

కాగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి ముఖ్యమంత్రి వస్తున్నారంటే ఓటమిని అంగీకరించినట్లేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ప్రచారానికి రావాలని కాంగ్రెస్ నేతులు బెదిరిస్తున్నారని.. బెదిరిస్తే ఓట్లు పడతాయా అంటూ ప్రశ్నించారు. కాగా ఎన్నికల ప్రచారం గడువు మంగళవారంతో ముగుస్తుంది. 27న ఎన్నికలు జరుగుతాయి.

**వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారు. బండి సంజయ్‌కు రేవంత్ మాస్ సవాల్**

**మంచిర్యాల:** ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్‌ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అంటున్నారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా వాడుకున్నారని.. గొర్రెల కుంభకోణాన్ని ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వాడు కుంటున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అమెరికాలో ఉన్న ప్రభాకర్ రావును ఎందుకు తీసుకు రావడం లేదని బండి సంజయ్‌ను ప్రశ్నించారు. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను ఎప్పుడు తీసుకువస్తారో బండి సంజయ్ చెప్పాలని నిలదీశారు. గొర్రెల స్కీమ్‌లో తాము కేసులు పెడితే ఈడీ మొత్తం ఫైళ్లను తీసుకెళ్లిందని...అందులో నిందితులను ఎప్పుడు అరెస్టు చేస్తారో చెప్పాలని నిలదీశారు. ఇవాళ(సోమవారం) మంచిర్యాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందకు పోటీ చేయడంలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయకుండా బీఆర్‌ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావులు కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పట్టభద్రులు గుండెలపై చేయి పెట్టుకుని ఆలోచించాలని కోరారు. కేసీఆర్ కుటుంబమంతా పట్టభద్రులే...మీరు ఎవరికి ఓటు వేస్తున్నారో చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో జరిగిన మంతనాలు ఏమిటో బీఆర్‌ఎస్ నేతలు చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ డిపాజిట్లను పోగొట్టుకుని ఎనిమిది చోట్ల బీజేపీ ఎంపీలను గెలిపించారని ఆరోపించారు. గెలిచిన బీజేపీ ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్యేలు తెలంగాణ రాష్ట్రానికి తెచ్చింది ఏమిటో... మోదీ ఇచ్చింది ఏమిటో చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మోదీ ప్రధాని అయినప్పటి నుంచి తెలంగాణకు ఏం చేశారని నిలదీశారు. తుమ్మిడి హోట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర నుంచి అనుమతి ఎందుకు ఇప్పించలేదని సీఎం రేవంత్‌రెడ్డి అడిగారు.

బీజేపీకి పట్టభద్రుల ఓట్లు అడిగే హక్కు లేదు

"ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి విషయంలో మేం చెప్పింది నిజమనిపిస్తే కాంగ్రెస్‌కు ఓటు వేయండి...అబద్ధమనిపిస్తే మీకిష్టమైన వారికి ఓటు వేయండి. బీజేపీ నేతలకు పట్టభద్రుల ఓట్లు అడిగే హక్కు లేదు. ఐటీఐ టెక్నాలజీని ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేశాం. పట్టభద్రులకు ఉద్యోగాలు రావాలని యంగ్ ఇండియా స్కిల్డ్ యూనివర్సిటిని ఏర్పాటు చేశాం. మోదీ నిర్లక్ష్యం వల్ల ఓలింపిక్‌లో ఒక్క స్వర్ణం కూడా దక్కలేదు.. అదే సౌత్ కొరియాలో 34వచ్చాయి, అందుకే మట్టిలోని మాణిక్యాలను వెలికి తీయాలని తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నాం. ఆదిలాబాద్‌కు యూనివర్సిటీ రావాలంటే పట్టభద్రుల అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేయాలి. నాడు వరి వేస్తే ఉరి అని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు... మేం అధికారంలోకి రాగానే అదే రైతులకు రూ. 500బోనస్ చెల్లిస్తున్నాం. కేసీఆర్ రైతు బంధును ఎగ్గొట్టి పారిపోతే.... రూ.6వేల కోట్లకు పైగా మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల ఖాతాలో వేశాం. పదేళ్లలో కేసీఆర్ ఎప్పుడైనా స్వయం సహాయక సంఘాలను పట్టించుకున్నారా... .?? ఆలోచించండి. పదేళ్లు కేసీఆర్‌ను చూశారు.. రూ.7లక్షల కోట్లు అప్పు చేశారు.. ఆయన చేసిన తప్పులకు ప్రతి నెలా రూ. 6500 కోట్ల వడ్డీ కడుతున్నాం.. ఏడాదికి రూ.75వేల కోట్ల భారం పడుతుంది. రాష్ట్రాన్ని నాశనం చేశాడు. కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రచారం చేస్తున్నారు. అంటే బీజేపీని గెలిపించాలనే కదా. రాష్ట్రాన్ని దివాళా తీయించి ఫామ్ హౌస్‌లో పడుకున్నాడు. నేను మోదీతో కొట్లాడుతుంటే కేసీఆర్ సందేట్లో సడే మియలా నా కాళు పట్టుకుని లాగుతున్నాడు. ఇదంతా మోదీ కోసం కాదా. .?? నరేందర్ రెడ్డి ఒక వేళ ఓడితే కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే నష్టం లేదు. మోదీకి నిజంగా ఎస్సీలపై చిత్తశుద్ధి ఉంటే ఎందుకు పార్లమెంట్లో చట్టం చేయడం లేదు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎందుకు మోదీని అడగడం లేదు. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణను అడ్డుకుంటుంది కిషన్ రెడ్డినే. మూసీ ప్రక్షాళనకు అనుమతి ఇవ్వడం లేదు

# అంతా నా ఇష్టం!

- మాజీ ప్రజా ప్రతినిధి.. అయితే అక్రమ నిర్మాణం చేసుకోవచ్చా..!?
- నన్నెవరూ ఏం చేయలేరు అనుకునేంతగా ఆ నేతకు ఎవరిచ్చారు ఈ ధైర్యం..!?
- కీసర మండలం నర్సంపల్లి గ్రామ పరిధిలో భారీ అక్రమ షెడ్డు నిర్మాణం ఆక్రమణదారుడు నిర్వాకం.!
- విందులు వినోదాలు.. ఇది అక్రమ నిర్మాణ దారుల నిర్వాకం. డబ్బు బాగా ఉంటే రోజూ వీళ్ళకు పండుగే కదా..!
- ప్రజా ప్రతినిధి... మాజీ అయిన ఇంకా ఆ.. ఇది తగ్గనట్టుంది..!?
- దమ్మాయిగూడ మున్సిపల్ అధికారులు చూస్తూ ఉన్నారా!? లేక పట్టించుకోవడం లేదా..!?ఒకసారి నజర్ వేయండి సార్
- దమ్మాయిగూడ స్థానిక ప్రజల ఆగ్రహ జ్వాలలు..!





**దమ్మాయిగూడ,ఫిబ్రవరి24,(నవభూమి న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలోని దమ్మాయిగూడ మున్సిపాలిటీలో భారీ అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతూనే ఉంది...? ఈ అక్రమ షెడ్‌పై సంబంధిత అధికారులు ఎంత చెప్పినా, వాళ్ళ మాటలు పట్టించుకోని ఈ మాజీ ప్రజా ప్రతినిధి నన్నెవరూ ఏం చేయలేరానే ధోరణి..!? నా ఇష్టం వచ్చినట్టు చేసుకుంటా !?నన్ను అడిగేది ఎవరు !?అంటూ హుకుం చలాయిస్తూ తన ఇష్టం వచ్చినట్టుగా ప్రవర్తిస్తున్నారు..! అధికారులు ఆర్డర్ వేసినా అది పేపర్ కు మాత్రమే కాకుండా పనుల్లోనూ ఆచరణాత్మకంగా పకడ్బందీగా సిబ్బంది పనిచేస్తున్న ఈయన గారి వైఖరి మారడం లేదు ఎందుకు? ఇదే కాకుండా ఎన్నో అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన ఘనత అధికారులకు ఉంది. కానీ ఈ అక్రమ షెడ్ ను కూల్చేయడం కానీ నిర్మాణదారుడుని ఏం చేయలేకపోతున్నారు..! ఇక ఇదే అధనుగా తీసుకున్న ఈ అక్రమ షెడ్డు నిర్మాణదారుడు కాసులవర్షం కురిపిస్తున్నాడో ఏమో తెలియదు. కానీ కరెన్సీ కట్టల మధ్య తులతూగుతూ ఎదేచ్ఛగా అక్రమ షెడ్డు నిర్మాణానికి పూనుకుంటూ మునిసిపల్ అధికారులకు సవాలు విసురుతున్నాదీయన...? ఇకనైనా మునిసిపల్ అధికారులు ఇతని అక్రమ షెడ్ నిర్మాణం పై తగిన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ సిబ్బందిని స్థానిక ప్రజలు, నాయకులు వేడుకుంటున్నారు

# మటన్ చేపల ధరలకు రెక్కలు

హైదరాబాద్-నవభూమిబ్యూరో

హైదరాబాద్‌లో చికెన్ ధరలు అంతకంతకూ పడిపోతుండటంతో మటన్, చేపల ధరలకు రెక్కలొచ్చాయి. ఈ ధరాభారం తట్టుకోలేక జనాలు గగ్గోలు పెడుతున్నారు. బర్డ్ ఫ్లూ కారణంగా గత కొన్ని రోజులుగా ప్రజలు చికెన్ పేరు చెబితే భయపడిపోయే పరిస్థితి వచ్చింది. అంత ఆందోళన అవసరం లేదని నిపుణులు చెబుతున్నా పరిస్థితిలో మార్పుల రాలేదు. దీంతో, కోళ్ల ఫారం యజమానుల పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. గత వారం రోజుల్లో మటన్‌కు డిమాండ్ ఏకంగా 40 శాతం పెరిగిందని షాపుల నిర్వాహకులు చెబుతున్నారు. ఫలితంగా వాటి రేట్లు కూడా 17 శాతం మేర పెరిగాయి. వారం క్రితం కేజీ మటన్ ధర రూ.850 కాగా ప్రస్తుతం అది రూ.1000కి చేరుకుంది. చేపల ధరల్లో కూడా ఇదే మార్పులు కనిపిస్తున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.

## గౌతమ్‌నగర్ డివిజన్‌లో మంచినీటి సమస్యను పరిష్కరించాలి

### జలమండలి అధికారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి విజ్ఞప్తి



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ జలమండలి జిఎం ను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ సోమవారం కలసి వినతి పత్రం అందజేశారు. వేసవి కాలం రాకముందే గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఇందుకోసం మహేంద్ర హిల్స్ లో ఉన్న రిజర్వాయర్ నుండి నీటి సరఫరా సామర్థ్యాన్ని పెంచి ఎక్కువసేపు నీళ్లు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఆర్‌కె నగర్‌లో రూ.52 లక్షలు సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి:** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆర్కే నగర్ స్ట్రీట్ నెంబర్ మూడు లో సుమారు 52 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సి సి రోడ్డు పనులను సోమవారం డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ ప్రారంభించారు. ఈ రోడ్డు పనులు పూర్తయితే ప్రయాణికులకు ఎంతో సౌకర్యార్థంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు శివానంద్ , మధు, రాంబాబు, హరీష్, డిపెందర్ సింగ్ , జయంతి, సందీప్, మురళి కృష, ఏ. ఈ నవీన్, మహేష్,రమేష్, జైశ్రీరామ్ వేణు, నందు యాదవ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ సీఎం వ్యక్తిగత సహాయకులు తక్కల్లపల్లి శ్రీనివాస్‌కి నివాళులు అర్పించిన లింగాల రవికుమార్



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 24 :** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ హార్ట్ స్ట్రోక్ తో మరణించడం పట్ల బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు హైదరాబాద్, ఫిబ్రవరి 24, నవ భూమి ప్రతినిధి. ఖమ్మంలోని తన నివాసమునకు వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు కార్యక్రమంలో మాల మహానాడు ఇన్చార్జి దామల్ల సత్యనారాయణ కొప్పుల రామారావు కే రాములు తదితరులు పాల్గొన్నారు

## మాదాపూర్‌లో మరో 'పరంపర' ఏర్పాటు

- 12వ బ్రాంచీని ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 24:** మాదాపూర్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన పరంపర ది మిఠాయి షాప్ 12వ బ్రాంచీని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సోమవారం ప్రారంభించారు. శిల్పారామం ఎదురుగా ఏర్పాటు చేసిన పరంపర స్వీట్స్ 12వ బ్రాంచీని టి.సుభాష్, సుప్రజా గ్రూప్ గ్రూప్ సిఎండి టి.ప్రవీణ్, ఇతర నాయకులు, ప్రముఖులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ ప్రీమియం ఔట్ లెట్ లో అత్యంత నాణ్యమైన సాంప్రదాయ స్వీట్లు, డ్రై ఫ్రూట్స్, నంకీన్, చాట్ అందుబాటులో ఉంటాయని సుప్రజ గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ తూడి ప్రవీణ్ తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబ, గొట్టిముక్కల వెంగళ రావు, నీలం రవీందర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, మిరియాల రాఘవరావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పాల్గొన్నారు

## అభివృద్ధి పనులకు ఎస్డీఎఫ్ నిధుల మంజూరు

- శంకర్ నగర్ కాలనీ అభివృద్ధికి రూ.15 లక్షలు
- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 24:** చందానగర్ డివిజన్ పరిధిలోని శంకర్ నగర్ కాలనీ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎస్డీఎఫ్ నిధుల నుండి రూ.15 లక్షలు మంజూరు చేశారు. నూతనంగా ఎన్నికైన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకుడు రెడ్డి రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి అభినందించారు. శంకర్ నగర్ కాలనీ పార్క్ అభివృద్ధి పనులకు రూ.10 లక్షలు, సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.5 లక్షలు ఎమ్మెల్యే ఎస్డిఎఫ్ ఫండ్ కేటాయించారు. నిధుల కేటాయింపు కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు పంపిన మంజూరీ పత్రాలను శంకర్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శంకర్ నగర్ కాలనీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, శంకర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ప్రవీణ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పిటి చౌదరి, జనరల్ సెక్రెటరీ వి.కృష్ణ మూర్తి, జాయింట్ సెక్రెటరీలు ప్రవీణ్ కుమార్, సురేష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు సిహెచ్ కృష్ణమూర్తి, శ్రీనివాస్, కోశాధికారి సిహెచ్ మల్లికార్జున రెడ్డి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు

## దేవరయాంజాల్ తిరుమల కాలనీ ప్రహరీ గోడ కూల్చేయండి

- కాలనీవాసులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి
- మున్సిపాలిటీ యాక్టు పకడ్బందీగా అమలు చేయాలి
- తెలంగాణ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బి.ఎన్ రాంమోహన్






**శామీర్‌పేట, ఫిబ్రవరి 24 (నవభూమి ప్రతినిధి) :** తూముకుంట మున్సిపాలిటీ దేవరయాంజాల్ 13వ వార్డులోని తిరుమల కాలనీ లేఔట్ చుట్టూ ఉన్న ప్రహరీ గోడ వెంటనే తొలగించాలని తెలంగాణ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బి.ఎన్.రాంమోహన్, దళితవాడ సభ్యులు మున్సిపాలిటీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. సోమవారం దేవరయాంజాల్ నుండి తూంకుంట లోని మున్సిపల్ కార్యాలయం వరకు వారు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఎన్ ఎస్ : 132 ప్రకారం తిరుమల కాలనీవాసులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుల పట్ల ఇంకనూ వివక్షతను చూపుతున్న వారిపై షెడ్యూల్ కులాల-షెడ్యూల్ తెగల అత్యాచార నిరోధక చట్టం 1989 ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితవాడ రోడ్డు సమస్యను ప్రజావాణిలో ఐడియాకు ఫిర్యాదు చేశామని, తిరుమల కాలనీ లేఔట్ కు గోడలు కట్టుకోవడం చట్ట విరుద్ధమని అధికారులకు వివరించామని తెలిపారు. తెలంగాణ మున్సిపాలిటీ ఆక్టివ్ సెక్షన్ నెంబర్ 137 మరియు 185ను పకడ్బందీగా అమలు చేయాలని వారు కోరారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా దళితవాడపై వివక్షత కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారుల బృందం విచ్చేసి రెండు చోట్ల మాత్రమే ప్రహారిని కూల్చివేశారని, తిరుమల కాలనీవాసులు అడ్డుకోవడంతో మిగతా ఆరు చోట్ల కూల్చకుండా వెళ్లిపోయారని అసహనం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ హైడ్రా అధికారులు తిరుమల కాలనీ, దళితవాడ వాసులను ఇరువైపులా వారిని కూర్చోబెట్టి మాట్లాడి మిగతా ఆరు గోడలను కూల్చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బి.ఎన్. రామ్మోహన్, జి. గోవింద్, టి.మహంకాళి, టి.ఈశ్వర్, ఎన్.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## చేతబడి అనుమానంతో దారుణ హత్య

### రౌడీ షీటర్ సహా ఐదుగురి అరెస్ట్

### మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ వెల్లడి



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 24:** చేతబడి, మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో ఓ వ్యక్తిని కొట్టి చంపారు. ఈ హత్య కేసులో ఓ రౌడీ షీటర్ తో సహా 5గురు వ్యక్తులను చందానగర్ పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం మియాపూర్ పోలీస్ స్టేషనులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మియాపూర్ ఏసిపి శ్రీనివాస్ కేసు వివరాలు వెల్లడించారు. శేరిలింగంపల్లిలోని నెహ్రూ నగర్ లో నివసిస్తున్న నజీర్ చేతబడి, మంత్రాలు చేస్తున్నాడని ఫక్రుద్దీన్ అనే వ్యక్తి అనుమానించాడు. అతని ఆరోగ్యం బాగా లేకపోవడం, ఇంట్లో ఓ శుభకార్యం నిలిచిపోవడం తదితర కారణాల వల్ల నజీర్ పై ఫక్రుద్దీన్ కక్ష్య పెంచుకున్నాడు. పాపిరెడ్డి కాలనీలో నివసిస్తున్న రౌడీ షీటర్, ఇతర మిత్రులకు విషయం చెప్పి అతన్ని అంతమొందించాలని పథకం వేశారు. ఈనెల 21వ తేదీన మద్యం తాగడానికి వెళదామని నమ్మించి నజీర్ ను గోపీ నగర్ చెరువు వద్దకు ఫక్రుద్దీన్ తీసుకెళ్లాడు. అప్పటికే అక్కడ కాపు కాస్తున్న రౌడీ షీటర్ బురాన్, కలీం, అజహర్, అలీ అందరూ కలిసి చేతబడి ఎందుకు చేస్తున్నావని నజీర్‌ను తీవ్రంగా మందలించారు. కర్రతో చితకబా దడంతో ఒళ్లంతా రక్తం కారుతుండగా పారిపోవడానికి ప్రయత్నించిన నజీర్ ను మళ్లీ పట్టుకున్నారు. పరిస్థితి విషమంగా ఉండడంతో భయాందోళనకు గురై కొండాపూర్ లోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. నజీర్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆసుపత్రి వర్గాల సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. హంతకులైన ఫక్రుద్దీన్, రౌడీ షీటర్ బురాన్, కలీం, అజహర్, అలీలను పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. చందానగర్ ఇన్స్పెక్టర్ డి.పాలవెల్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## మియాపూర్‌లో మహిళ కిడ్నాప్, రేప్

### ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

### వివరాలు వెల్లడించిన మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 24:** ఓ మహిళను కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటన సైబరాబాద్ కమిషనరేట్ లోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మియాపూర్ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మియాపూర్ ఏసిపి శ్రీనివాస్ కేసు వివరాలు వెల్లడించారు. మియాపూర్ ప్రాంతానికి చెందిన ఓ మహిళను 21వ తేదీ రాత్రి కిడ్నాప్ చేసి ఐడిఏ బొల్లారం ప్రాంతానికి తీసుకెళ్లారు. ఆమెను చెట్ల పొదల్లోకి లాక్కెళ్ళి ఇద్దరు వ్యక్తులు అత్యాచారం చేశారు. డయల్ 100 ద్వారా విషయం తెలుసుకున్న మియాపూర్ పోలీసులు రంగంలోకి దిగి మూడు గంటల్లోపే గుర్తించి బాధిత మహిళను రక్షించారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు చందానగర్ కు చెందిన నిందితులు బాలా కుమార్ (25), మహేష్ (24)గా గుర్తించారు. వీరిద్దరిపై గతంలో పలు కేసులు ఉన్నాయని పోలీసులు గుర్తించారు. బాధిత మహిళకు మతిస్థిమితం లేదని పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితులైన బాలా కుమార్, మహేష్ లను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. మియాపూర్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కెఎల్ఆర్ జూనియర్ కళాశాల

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**శామీర్‌పేట, ఫిబ్రవరి 24 (నవభూమి ప్రతినిధి) :** పూర్వ కె ఎల్ ఆర్ జూనియర్ కళాశాలలో చదువుకున్న విద్యార్థులలో 201-14 విద్యాసంవత్సరానికి సంబంధించి విద్యనభ్యసించిన సైన్స్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థిని విద్యార్థులు 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా "మరుపురాని తీపి జ్ఞాపకాలు" అనే పేరుతో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ప్రస్తుత విద్యార్థిని విద్యార్థులు చెడు దారి పట్టకుండా విద్య యొక్క ఆవశ్యకతను తెలుసుకునేలా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి పూర్వపు కేఎల్ఆర్ కాలేజీకి చెందిన 2012-14 సంవత్సరానికి సంబంధించిన సైన్స్ విద్యార్థిని విద్యార్థులు, అప్పటి అధ్యాపక బృందం హాజరయ్యారు. ఒకరికొకరు తమ అనుభవాలను అనుభూతులను పంచుకున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని కళాశాల ప్రాంగణంలో గల ఏపీజే అబ్దుల్ కలాం గారి విగ్రహానికి పూలమాలు వేసి ప్రారంభించారు. అప్పటి విద్యార్థుల కాలంలో కె ఎల్ ఆర్ నూతన కళాశాల భవనం నిర్మించి వారి విద్యా సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందని, కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని ప్రతిష్టించారని, లీడ్ ఇండియా సైన్యాన్ని ఏర్పాటు చేసి అనేక కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. లీడ్ ఇండియా సూక్తులు, మరియు కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. లీడ్ ఇండియా సైనికులు చేసినటువంటి కార్యక్రమాలు మరియు అమ్మానాన్న జీవితం తమకు ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా ఏపీజే అబ్దుల్ కలాం గారి మాటలు, కల అంటే నిద్రలో వచ్చేది కాదు నిద్ర పోనివ్వకుండా చేసేదని గుర్తు చేసుకున్నారు. చిన్న లక్ష్యం పెద్ద నేరం, మన జననం ఒక సాధారణమైనది కావచ్చు కానీ మన మరణం మాత్రం ఒక చరిత్ర సృష్టించేదిగా ఉండాలని, ఇలాంటి మాటలు పలువురు విద్యార్థులు పంచుకున్నారు. పదవ తరగతి వరకు స్కూల్లో చదువుకొని తరువాత రెక్కలు వచ్చిన పక్షుల్లా ఇంటర్ కళాశాలలో చేరి ప్రస్తుత విద్యార్థిని విద్యార్థులు చెడు సావాసాలు చేసి చెడు అలవాట్లతో, వయస్సు ప్రభావం వల్ల విద్య, భవిష్యత్తు మీద ఏకాగ్రత చేయలేక భవిష్యత్తును అంధకారంలో పడవేసుకుంటున్నారని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్ నృత్యాలు చేసి అందరినీ ఆనందపరిచాడు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ కె ఎల్ ఆర్ కళాశాలతో తమకు ఉన్న అనుభవాలను పంచుకున్నారు. అప్పటి కళాశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్ రామరాజు మాట్లాడుతూ, అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తో తనకున్న అనుభవాన్ని, తనపై ఉన్న బాధ్యతను తనపై ఉంచిన నమ్మకాన్ని గుర్తు చేసుకున్నారు. జీవితంలో జ్ఞానాన్ని పొందడం కోసం ప్రతి రోజూ ఒకటి చదవాలని కోర్సులు చేయాలని, చిన్న చిన్న లక్ష్యాలతో పెద్ద లక్ష్యాన్ని చేరుకోవాలని, అదేవిధంగా ప్రస్తుత యువత చెడు దారి పెట్టకుండా ఒక గమ్యం వైపు ప్రయాణించేలా తమ సహాయ సహకారాలు అందిస్తూ సూచనలు ఇవ్వాలని తెలిపారు. అప్పటి తెలుగు అధ్యాపకుడు శివప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ వారితో ఉన్న అనుభవాన్ని పంచుకున్నాడు, తాను లీడ్ ఇండియా సైనికుడిగా మొదలై తెలుగు అధ్యాపకుడిగా ఉన్నానని, అబ్దుల్ కలాం గారిని కలవడం, లీడ్ ఇండియా, కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి గారితో, శ్రీనివాస్ రెడ్డి గారితో తన అనుబంధాన్ని పంచుకున్నాడు. జువాలజీ లెక్చరర్ యాదగిరి గారు మాట్లాడుతూ తనకు ఇష్టమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, కె ఎల్ ఆర్ కళాశాలలో బోధించడం వల్ల సబ్జెక్టును అర్థం చేసుకోవడం జరిగిందని దానివల్లనే తాను ప్రభుత్వ అధ్యాపకున్ని అయ్యానని, తన లాగానే ప్రతి ఒక్కరూ మొక్కుబడిగా కాకుండా ప్రతి విషయాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవాలని తెలిపారు. భౌతిక శాస్త్ర అధ్యాపకుడు మహేందర్ మాట్లాడుతూ, తన చదువు పూర్తయిన తర్వాత కే ఎల్ ఆర్ కళాశాలలో చేరానని, అక్కడే తనకు గుర్తింపు వచ్చిందని, జీవితంలో ఏదైనా సాధించాలంటే అది మన మనసులో ఉండాలని, మంచి ఆలోచన కలిగి ఉంటే ఏదైనా సాధించవచ్చు అని, జీవితం సాఫీగా ఉంటుందని తెలిపారు.
అదేవిధంగా అధ్యాపకుల సహాయ సహకారాలు ఎప్పటికీ తమకు ఉంటాయని అప్పటి విద్యార్థులందరూ కలిసిఉంటూ కష్టసుఖాలను పంచుకుంటూ ఇలాగే కలిసి ఉండాలని ఆకాంక్షించారు.

# ప్లేస్మెంట్ ఆఫీసర్‌ను నియమించాలని వినతి

■ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ కె వెంకటేశ్వరరావుకి వినతి పత్రం అందజేసిన స్టూడెంట్స్ ప్రొడక్షన్ ఫోరమ్ సభ్యులు



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 24, (నవభూమి ప్రతినిధి) :** ప్లేస్మెంట్ ఆఫీసర్ ను నియమించి, ప్రత్యేకంగా వసతి గృహ సదుపాయాన్ని కల్పించాలని విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, శివకృష్ణలు అన్నారు. బీబీఏ విద్యార్థులకు ప్లేస్మెంట్ అవకాశాలు కల్పించాలని కోరుతూ స్టూడెంట్స్ ప్రొడక్షన్ ఫోరమ్ ఆధ్వర్యంలో సోమవారం జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ కె వెంకటేశ్వరరావు ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూసిఎంహెచ్ విభాగంలో అవసరమైన సౌకర్యాల కొరత విద్యార్థుల విద్యా, వృత్తిపరమైన వృద్ధిని ప్రభావితం చేస్తోందన్నారు. నిరంతర ప్రయత్నాలు ఉన్నప్పటికీ, కొన్ని సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. సరైన ప్లేస్‌మెంట్ మద్దతు, డిపార్ట్మెంట్‌కు నిర్మాణాత్మక ప్లేస్‌మెంట్ సహాయం లేక విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను పొందడం కష్టమవుతుందన్నారు. ప్లేస్‌మెంట్ కార్యాలయం లేకపోవడం నియామక కార్యకలాపాలను సమన్వయం చేయడానికి ప్రత్యేక ప్లేస్‌మెంట్ కార్యాలయం లేదన్నారు. రెగ్యులర్ ఫ్యాకల్టీ లేకపోవడం శాశ్వత ఫ్యాకల్టీ సభ్యులు లేకపోవడం విద్య నాణ్యత, అభ్యాసంలో కొనసాగింపును ప్రభావితం చేస్తుందన్నారు. బీబీఏ విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ అవసరమన్నారు. ఈ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్లేస్‌మెంట్ సపోర్ట్ను మెరుగుపరచడంలో, ప్లేస్‌మెంట్ ఆఫీస్‌ను ఏర్పాటు చేయడంలో, రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించడంలో, బీబీఏ విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్‌ను అందించడం తో యూసిఎంహెచ్ విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ప్రొఫైల్, కాశీనాథ్ రెడ్డి, వర్ధన్, నితిన్, బ్రహ్మం, అరవింద్ కుమార్, ధనుంజయ్, తనుజ్, గగన్, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి భవన్‌లో క్వీన్స్ ల్యాండ్ ఆర్థిక, వాణిజ్య, ఉపాధి, శిక్షణ శాఖల మంత్రి శ్రీమతి రోస్ బేట్స్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భేటీ










**హైదరాబాద్, ఫిబ్రవరి 24, నవభూమి ప్రతినిధి–** సింగరేణిలో భూ గర్భ గనుల్లో, ఓపెన్ కాస్టు గనుల్లో భద్రత, ఉత్పత్తి పెంపుదలకు అధునాత సాంకేతికత సహకారంపై చర్చ క్వీన్స్ ల్యాండ్ లో క్రిటికల్ మినరల్స్ రంగంలో సింగరేణి పెట్టుబడులు, అన్వేషణలపై సాధ్యాసాధ్యాలపై అధ్యయనానికి ఇరువురు మంత్రుల నిర్ణయం త్వరలోనే సింగరేణి ఉన్నతాధికారుల బృందాన్ని ఆస్ట్రేలియా, క్వీన్స్ ల్యాండ్ పంపిస్తామన్న డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు అన్ని రంగాల్లో క్వీన్స్ ల్యాండ్ తరపున సహకారం అందిస్తామన్న శ్రీమతి రోస్ బేట్స్న

# ఉప్పల్ ప్రభుత్వ పాఠశాల, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఉప్పల్, నవభూమి, ఫిబ్రవరి 24–** ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 2007–08వ సంవత్సరపు పదవ తరగతి బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, వారు అధిక సంఖ్యలో పాల్గొని ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుని, గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువుల గొప్ప తనాన్ని గుర్తు చేసుకుంటూ వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులు తమ అనుభవాలను పంచుకున్నారు. అంబేద్కర్, పూలే వంటి మహానుభావులను ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సు కోసం పాటు పడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులైన వసంత లక్ష్మీ, రుక్మిణి, సంధ్యా రాణి, మల్లమ్మ, గీతారాణి, శోభారాణి, మల్లికార్జున్, విద్యార్థులు రాజు, సునీల్, ప్రశాంత్, నాగరాజు, ప్రవీణ్, విజయ్ తదితరులు పాల్గొని ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు

# రాష్ట్రవ్యాప్తంగా, కదంతొక్కిన కలం కార్మికులు

- కలెక్టరేట్ల వద్ద నిరసన ప్రదర్శనలు
- కలెక్టర్లకు వినతి పత్రాలు
- హైదరాబాద్‌లో సమాచార భవన్ ఎదుట నిరసన
- కమిషనర్‌కు వినతి పత్రం ఇచ్చిన రాష్ట్ర నాయకులు

**హైదరాబాద్,ఫిబ్రవరి 24, నవభూమి ప్రతినిధి–** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. సోమవారం అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు నిర్వహించి కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆయా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాల వద్ద జర్నలిస్టుల నిరసన కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ నాయకులు ఆయా జిల్లాల కలెక్టర్లకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు సమర్పించారు. రాష్ట్రవ్యాపిత ఆందోళనలో భాగంగా హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్ లో గల రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్)వద్ద జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకుండా అన్యాయం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని ధ్వజమెత్తారు. సుప్రీం కోర్టు తీర్పు సాకుతో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం,కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇంత వరకు ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడం దుర్మార్గమని అన్నారు. జర్నలిస్టుల పట్ల గత ప్రభుత్వ మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా చిన్న చూపు చూడకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రధానంగా ఇళ్ల స్థలాలు, కొత్త అక్రెడిటేషన్ కార్డులు, చిన్న, మధ్య తరహా పత్రికలకు ఎంపానెల్మెంట్ తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని, హెల్త్ కార్డులు లేక, వైద్య సదుపాయాలు అందక రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఐదు వందల మంది జర్నలిస్టులు చనిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు వెంటనే ప్రత్యామ్నాయ మార్గాల్లో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఆరోగ్య భీమా పథకం, పెన్షన్ స్కీం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమాచార పౌరసంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ ఎస్. హరీష్ ను కలిసి వినతి పత్రం సమర్పించి సమస్యలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, గుడిగ రఘు, కార్యదర్శులు ఎస్ కే సలీమా, కార్యవర్గ సభ్యులు కె. పాండురంగారావు, పి.నాగవాణి, మణిమాల,నాయకులు యర్రమిల్లి రామారావు, శ్రీనివాస్ గౌడ్,రవికుమార్, సీహెచ్ రంగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టన్నెల్లో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు స్లీపర్ డాగ్‌ల సేవలు

- దెబ్బతిన్న కన్వేర్‌కు మరమ్మతులు
- వర్టికల్ డ్రిల్లింగ్ ప్రతిపాదనకు స్వస్తి
- నేడు ఉదయం నుండి సంఘటన స్థలంలో పరిస్థితులను స్వయంగా పర్యవేక్షిస్తున్న మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 24, నవభూమి ప్రతినిధి–** మంత్రి కోమటిరెడ్డి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ కుమార్ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం ఎస్ ఎల్ బి సి దోమలపెంట వద్ద జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెలికితీయడానికి కేంద్ర, రాష్ట్ర విపత్తు బృందాలతో పాటు ఆర్మీ, నేవి, సింగరేణి, కేంద్ర ప్రభుత్వ రహదారుల విభాగం, జేపీ, నవయుగ లకు చెందిన ఉన్నతాధికారుల బృందం ఇప్పటివరకు ఏడు సార్లు టన్నెల్ లో తనికీలు నిర్వహించాయి. వీరి బృందంలో దాదాపు 584 నిపుణులైన సిబ్బంది ఉన్నారు. ఉత్తరాకండ్ లో జరిగిన విపత్తులలో ఈ బృందాలు రెస్క్యూ ఆపరేషనలను సమర్థవంతంగా నిర్వహించాయి. వీరితోపాటు 14 మంది ర్యాట్ ( ర్యాట్ హోల్ టీమ్)మైనర్స్ ల సేవలను ముమ్మరంగా ఉపయోగిస్తున్నారు. వీరితోపాటు , టన్నెల్ లో ఉన్న వారి ఆచూకి తెలుసుకునేందుకు స్నిప్పర్ డాగ్స్ లను కూడా రప్పించారు.అయితే, నీరు ఉన్నందున ఈ స్నిప్పర్ డాగ్స్ లోపలికి వెళ్లలేక పోయాయి. ఇప్పటికే డ్యామేజి అయిన కన్వేయర్ బెల్ట్ కు మరమ్మత్తులు చేపట్టారు. కాగా, టన్నెల్ లోపలికి పై నుండి రంధ్రం చేసి లోపలికి వెళ్ళాలన్న (వర్టికల్ డ్రిల్లింగ్ ) ప్రతిపాదనను తోసిపుచ్చారు. 5 గ్యాస్ కట్టింగ్ మిషన్లు రేయిం, పగల్లు పని చేస్తున్నాయి. కాగా, టన్నెల్ లో సహాయ కార్యక్రమాలను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేడు ఉదయం నుండి దోమలపెంట ప్రాజెక్టు సైట్ లో ఉండి పర్యవేక్షిస్తున్నారు. నేడు సాయంత్రం జెపి కార్యాలయంలో సహాయ కార్యక్రమాలపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం

ఈ రోజు టన్నెల్ వద్ద జయ్ ప్రకాష్ సంస్థ క్యాంప్ కార్యాలయంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రాబిన్స్ టన్నెల్ కంపెనీ ప్రతినిధి గ్రేస్, ఎల్ %ు% టీ కంపెనీ ప్రతినిధి, టన్నెల్ వర్క్స్ ఎక్స్ పర్ట్ ఇంజనీర్ క్రిస్ కూపర్ తో పాటు డిజాస్టర్ మేనేజ్ మెంట్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ.. అరవింద్ కుమార్, హైడ్రా కమీషనర్ ఏ.వి. రంగనాథ్, ఇండియన్ ఆర్మీ ప్రతినిధులు, ఎన్.డీ.ఆర్. ఆఫ్. ప్రతినిధులు, జయ్ ప్రకాష్ సంస్థ ప్రతినిధులు, ఇరిగేషన్ సీఈ అజయ్ కుమార్, ఇతర పోలీస్ ఉన్నతాధికారులతో రివ్యూ నిర్వహించిన మంత్రి.. సత్వర చర్యలతో టన్నెల్ లో చిక్కుకున్న వారిని కాపాడాలని ఆదేశించారు.

టన్నెల్ ప్రమాద ప్రాంతంలో బురదను తొలగిచేందు కోసం సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడటం జరిగింది.. ఈ రోజు 100 హెచ్.పి. మోటార్లు అరెంజ్ చేయడం జరిగింది.

ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది టన్నెల్ లో చిక్కుకున్నవారిని రక్షించే చర్యలు చేపట్టారు.

ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ప్రమాద ప్రాంతానికి చేరినట్టుగా ఎన్డీఆర్ఎఫ్ హెడ్ చెప్పడం జరిగింది.

ప్రభుత్వం విశ్వప్రయత్నం చేస్తుంది – మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

ఆ శ్రీశైలం మల్లికార్జునుడి దయతో వారంతా క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నాను.





# సంస్కృత భాషాపై పెరుగుతున్న ఆసక్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ సంస్కృత భారతీ అనే స్వచ్ఛంద ప్రచార సంస్థ ద్వారా సంస్కృత భాషను జన సామాన్యానికి చేరువ చేసే ఉద్యమంలో భాగంగా ఎన్నో విభాగాలలో శిక్షణా కార్యక్రమములు గత కొన్నేళ్లుగా చేపట్టింది. అందులో భాగంగా దూర విద్యా విభాగము ద్వారా ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే నాలుగు స్థాయిలలో ఆయా కోర్సులకు సంబంధించిన పరీక్షలు నేడు తెలంగాణలో ఏడు కేంద్రాలలో జరుపబడ్డాయి. అందులో ఒకటిగా దిల్సుఖ్ నగర్ విభాగంలో ఈరోజు23/2/25 ఆదివారమున స్థానిక శ్రీ వేంకటేశ్వర కామర్స్ డిగ్రీ కళాశాల కేంద్రముగా ప్రవేశః, పరిచయ శిక్షా, మరియు కోవిద అనే పరీక్షలు నిర్వహించడం జరిగింది. సంస్కృత భాషాభిమానులైన పదిహేను సంవత్సరాల పైబడిన వారు యువతీ యువకులు, వృద్ధులు మొత్తం 53 మంది హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి సుమారుగా వేయి మంది చొప్పున ప్రతి ఏటా ఈ పరీక్షలు రాస్తుంటారు.

తెలంగాణ దూర విద్యా విభాగ ప్రముఖ్ శ్రీ గిరి హరినాథ్ గారు ప్రత్యేక పర్యవేక్షణాధికారిగా విచ్చేశారు. దిల్సుఖ్ నగర్ పరీక్షా కేంద్ర సంయోజకులు శ్రీ గజ్జల యాదయ్య గారు మరియు సరూర్ నగర్ ప్రాంత సంయోజకులు శ్రీ పొన్నగాని ఉపేందర్ గారు, శ్రీ మహిపాల్ రెడ్డి గారు మరియు మహోదయ శ్రీ ఉమేష్ త్రివేది వీరంతా కలసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

# ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీలు కవిత, రవీందర్ రావు, సత్యవతి, మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ కవితలకు అపూర్వ స్వాగతం



**హైదరాబాద్, ఫిబ్రవరి 24, నవభూమి ప్రతినిధి-** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో కలిసి సోమవారం మహబూబాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తదితర ప్రముఖులకు దంతాలపల్లి, పెద్ద నాగారం, చిల్లంచర్లలో బీఆర్ఎస్ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు.దంతాలపల్లి మండల కేంద్రంలో యూత్ లీడర్ కిశోర్ తదితరుల ఆధ్వార్యాన ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తక్కళ్లపల్లి రవీందర్ రావు, సత్యవతి రాథోడ్, మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోతు కవితలకు పార్టీ శ్రేణులు, అభిమానులు శ్రేయోభిలాషులు గజమాలతో ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ఘనంగా నివాళులర్పించారు.ఆ తర్వాత నర్సింహులపేట మండలం పెద్ద నాగారం వద్ద ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీలు కవిత, రవీందర్ రావు, సత్యవతి, మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ కవిత,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ లకు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పూలుజల్లుతూ ఘన స్వాగతం చెప్పారు.మరిపెడ మండలం చిల్లంచర్లలో జాగృతి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు మరిపెల్లి మాధవి నూతన గృహప్రవేశంనకు ఎమ్మెల్సీ కవిత,ఎంపీ రవిచంద్ర తదితర ప్రముఖులు హాజరయ్యేందుకు విచ్చేసిన గులాబీ చీరలు ధరించిన మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూలుజల్లి అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య కొబ్బరికాయలు కొట్టి మాధవి-రవి దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు,తమ ఆశీస్సులు అందజేశారు.

# కరాటే పోటీలో గోల్డ్ మెడల్

**గుండాల ఫిబ్రవరి 24 నవభూమి:** గుండాల మండలం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత కరాటే పోటీలు మాస్టర్ మంకిడి సుధాకర్ నేతృత్వంలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ జరిగింది. దానిలో గుండాల పాఠశాల విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు.



# అక్షయ విద్య కమ్యూనిటీ లెర్నింగ్ అండ్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ పేద విద్యార్థులకు దోహదం

- **తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ**
- **కూకట్ పల్లి ఆల్విన్ కాలనీలో అక్షయ విద్య కమ్యూనిటీ లెర్నింగ్ అండ్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్‌ను గవర్నర్ జిష్ణు దేవ వర్మ**
- **హాజరైన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీతో పాటు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు**




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 24, (నవభూమి ప్రతినిధి) :** అక్షయ విద్య కమ్యూనిటీ లెర్నింగ్ %డ% స్కిల్ ట్రైనింగ్ సెంటర్ పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ అన్నారు. అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ లో అక్షయ విద్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో, జీహెచ్ఎంసి సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ విద్య కమ్యూనిటీ లెర్నింగ్ అండ్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తో పాటు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్, పీఏసీ చైర్మన్, యూసిడి అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి, కూకట్ పల్లి డీసీ గంగాధర్, బాలానగర్ డిసిపి సురేష్ కుమార్, బాలానగర్ ఏసీపీ హన్మంత రావు ,జగద్గిరిగుట్ట సీఐ నర్సింహ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అక్షయ విద్య కమ్యూనిటీ లెర్నింగ్ అండ్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ఎల్లమ్మ బండ ప్రాంతంలో ప్రారంభించుకోవడం చాల సంతోషకరమైన విషయమన్నారు. ఈ చక్కటి సదావకాశంను సద్వినియోగపర్చుకొని ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అక్షయ విద్య ఫౌండేషన్ సేవలు అమోఘం, పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపే కాంతి రేఖ అక్షయ విద్య ఫౌండేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. 12 ఏళ్ల నుంచి అక్షయ విద్య ఫౌండేషన్ బడుగు, బలహీన వర్గాల పేద పిల్లలకు ఉచిత విద్యను అందిస్తుందన్నారు. పేదవాళ్ల యొక్క జీవితాలు విద్య ద్వారానే మారుతోందని ఒక వ్యక్తి గనుక చదువుకుంటే మూడు తరాల తలరాత మారుతుంది అనే సిద్ధాంతంతో వేలాది మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తుందన్నారు. విప్రో, గూగుల్, ప్రభుత్వ రంగ సంస్థలైన పోస్టల్ డిపార్ట్మెంట్, డీ.ఎ.స్సీ లో ఉద్యోగాలు సాధించారన్నారు. ప్రతిష్టాత్మకమైన ఐఐటీ ఖరగ్పూర్ లాంటి విద్యాసంస్థల్లో సీట్లు సాధించారన్నారు. తల్లిదండ్రులు లేని, విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి, వారి ఉన్నత చదువులకి స్కాలర్ షిప్ ను అందించారన్నారు. సాంకేతిక విద్యా నైపుణ్యాలు మెరుగుపరచడం కొరకు 200 కు పైగా ల్యాప్ టాప్ లను పంపిణీ చేశారన్నారు. చదువులతో పాటు సాంకేతిక, నైపుణ్యలను పెంపొందించుకుంటే విజయం సిద్ధిస్తుందన్నారు. ఆకాశమే హద్దుగా ప్రపంచం శాస్త్ర ,సాంకేతిక నైపుణ్యాలు అస్త్రాలతో దూసుకుపోతుందన్నారు. డిజిటలీకరణ, యాంత్రీకరణ, కృత్రిమ మేధా విజృంభనలతో ఉద్యోగ విపణి లో శరవేగంగా మార్పులు వస్తున్నాయన్నారు. విద్యార్థులు సృజనాత్మకత ,వినూత్నతకు గుణాత్మకమైన నైపుణ్యాలు జోడిస్తూ నవీన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. విద్యార్థులు విశాల దృక్పథం, కుతూహలం, కొత్త విషయాల పై ఆసక్తి కలిగివుండాలి, మంచి ప్రణాళికతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, చదవలనే తపన కష్టపడే తత్వం, క్రమశిక్షణ ఉంటె ఎంతటి విజయం అయినా స్వంతం అవుతుందన్నారు. మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, సమాజంకు మంచి పేరు ప్రఖాతులు తీసుకురావాలని విద్యార్థులకు తెలియచేశారు. అక్షయ విద్య ఫౌండేషన్ వారికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# ఎస్ఎల్‌బీసి టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

**హైదరాబాద్ ఫిబ్రవరి24, నవభూమి ప్రతినిధి-** మాజీ మంత్రి జి .జగదీష్ రెడ్డి ,మాజీ ఎంపీ లింగయ్య యాదవ్ ,మాజీ ఎమ్మెల్యే లు ఎన్ .భాస్కర్ రావు ,కె .భూపాల్ రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి .దేవీ ప్రసాద్ ప్రెస్ మీట్ ఏ తెలంగాణ భవన్ .మాజీ మంత్రి జి .జగదీష్ రెడ్డి ఎస్ ఎల్ బీ సి టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం ఎనిమిది మంది ఇంకా టన్నెల్ లో చిక్కుకునే ఉన్నారు వారి ప్రాణాలు కాపాడటటం లో రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన ప్రయత్నం చేయడం లేదు వారంతా ఇతర రాష్ట్రాలకు చెందిన వారే తెలంగాణ పునర్నిర్మాణం లో బయటి రాష్ట్రాల కార్మికుల పాత్ర ఎంతో ఉంది దాదాపు 35 లక్షల మంది బయటి రాష్ట్రాల కార్మికులు తెలంగాణ లో పని చేస్తున్నారు కేసీఆర్ కరోనా కాలం లో కార్మికులు మన రాష్ట్రం వా పరాయి రాష్ట్రం వారా అని చూడలేదు .ఇపుడు కూడా ఎస్ ఎల్ బీ సీ టన్నెల్ లో ఉన్న ఉన్న ఇతర రాష్ట్రాల కార్మికుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శ్రద్ధ వహించాలి చేయాల్సిన పనులు చేయడం లో ప్రభుత్వం విఫలం అయ్యింది సీఎం కు కార్మికుల ప్రాణాల కన్నా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారమే ముఖ్యమైంది సీఎం కు మానవత్వం లేదు సోయి లేదు మంత్రులకు ఫోటో లపై ఉన్న శ్రద్ధ ప్రాణాలు కాపాడటం లో ఉంది ఈ ఘటన రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే జరిగింది సీఎం ప్రవర్తన అత్యంత అభ్యంతరకరం రాష్ట్ర ప్రజలు టన్నెల్ లో ఎనిమిది మంది ప్రాణాల గురించి ఆతృత గా ఆరా తీస్తున్నారు .అయినా రాష్ట్ర ప్రభుత్వం తోలు మందం తో వ్యవహరిస్తోంది బీ ఆర్ ఎస్ ఈ ఘటన పై రాజకీయాలు చేయడం లేదు ..సీఎం ఓట్ల కోసం బయలు దేరి రాజకేయం చేస్తున్నారు గతంలో ఏ సీఎం మండలి ఎన్నికల ప్రచారానికి వెళ్ళలేదు .పీఎం సీఎం తో మాట్లాడారు అన్నారు తప్ప మోడీ ని రక్షణ చర్యల గురించి అడిగినట్టు ఏం వెల్లడించ లేదు .అసలు వాస్తవాలు వెల్లడించడం లో ప్రభుత్వం విఫలమైంది .మీడియా కు రకరకాల లీకేజి లు ఇస్తున్నారు .టన్నెల్ తవ్వేపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగింది సీపేజీ ఆగకపోవడం వల్లే గతం లో పనులు ముందుకు సాగలేదు అసలు ఈ ఎస్ ఎల్ బీ సి ప్రాజెక్టు ఓ పెద్ద కుట్ర నల్లగొండ ప్రజలకు కృష్ణా నీళ్లు రాకుండా చేయాలని గత సమైక్య పాలకులు ఎస్ ఎస్ బీ సి టన్నెల్ ప్రాజెక్టు ను చేపట్టారు .నల్లగొండ కాంగ్రెస్ నేతలు నోరు మూసుకోవడం వల్లే ఎస్ ఎల్ బి సి న తెరపైకి తెచ్చారు చిమ్మ చీకట్లో ఆక్సిజన్ సరిగా ఇవ్వకుండా టన్నెల్ లో కార్మికులతో పనులు చేయించారు పాలమూరు బిడ్డను తనను కాపాడుకోవాలి అని సీఎం రేవంత్ అంటున్నారు .దేనికి కాపాడుకోవాలి ?ప్రమాదం జరిగితే ప్రచారానికి వెళ్తున్న సీఎం ను పాలమూరు బిడ్డలు కాపాడుకోవాలా ?ఈ సమయం లో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సీఎం తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం .ప్రజల ప్రాణాలు సీఎం కు లెక్కలేదు .జాతీయ ,అంతర్జాతీయ నిపుణులతో మాట్లాడి కార్మికుల ప్రాణాలు కాపాడాలి సీఎం రేవంత్ రెడ్డి తన అమానవీయ ప్రవర్తన కు కార్మికులకు క్షమాపణ చెప్పాలి

# అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ హైదరాబాద్‌లో తమ న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ప్రారంభం

**హైదరాబాద్ ఫిబ్రవరి24, నవభూమి ప్రతినిధి-** అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ హైదరాబాద్ లో తమ న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించింది. హైటెక్ సిటీ సమీపంలో ని అమ్జెన్ కార్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అమ్జెన్ ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించారు. అమ్జెన్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాబర్ట్ ఎ. బ్రాడ్‌వే, అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్, అమ్జెన్ ఇండియా ప్రతినిధి సోమ్ చటోపాధ్యాయ, అమ్జెన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గుల్లపల్లి ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. 2025 నాటికి ఈ విస్తరణ లో భాగంగా %వి%200 మిలియన్లు (దాదాపు రూ.1600 కోట్లు) పెట్టుబడి పెడుతుంది. రాబోయే సంవత్సరాల్లో మరిన్ని పెట్టుబడులకు ప్రణాళిక చేస్తోంది. బయో ఫార్మా రంగంలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించనుంది.అమ్జెన్ తమ ఔషధాల శ్రేణిని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్రంలో కార్యకలాపాలను విస్తరిస్తుంది. ఏఐ, డేటా సైన్స్ తో డిజిటల్ సామర్థ్యాలను ఈ కొత్త సైట్ అందిస్తుంది

# ప్రజా సేవ కోసం పాటుపడుతా: కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 24:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. అనంతరం పలుఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.ప్రతిక్షణం ప్రజా సేవ,ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతా అన్నారు. నిరంతరం నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ పాపన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి మన్నే రాజ్‌కు ఆహ్వానం

**కుత్బుల్లాపూర్-నవభూమి:** సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సూరారం లో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహము ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా డిఎఫ్ సిఎస్ చైర్మన్ మన్నె రాజను ఆహ్వానించారు..



# అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే ఆటలు ఇక సాగవు

- కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల మండిపాటు
- చిల్లర దందాలు చేస్తూ, స్థానిక గుడిసె వాసుల వద్ద నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసే వారిని బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు
- పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించుకోవడం సిగ్గుమాలిన పని
- రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి కార్పొరేటర్లను బొంద పెట్టే పరిస్థితి వస్తుంది



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 24, (నవభూమి ప్రతినిధి) :** మాయమాటలతో కూకట్ పల్లి నియోజకవర్గం అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఇక నీ మోసాలు, ఆటలు సాగవని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండి పడ్డారు. సోమవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యనేతల సమావేశంలో పలువురు నేతలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, కూకట్పల్లి మున్సిపల్ కౌన్సిల్ మాజీ వైస్ చైర్మన్ మల్లిగారి లక్ష్మయ్య లు మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలానగర్ డివిజన్ కు చెందిన అనేకమంది బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు చెప్పుకుంటున్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని అన్నారు. కేవలం నలుగురు కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారని స్పష్టం చేశారు. పుట్టపాక మధు ఇటీవలే చిల్లర దందాలు చేస్తూ, స్థానిక గుడిసె వాసుల వద్ద నుండి పెద్ద మొత్తంలో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నాడని, ఇలాంటి చర్యలు కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు వస్తాయని ముందుగానే గ్రహించి కాంగ్రెస్ పార్టీ నుండి తొలగించడం జరిగిందని తెలిపారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆటలు సాగవని, నలుగురిని వెంటేసుకుని పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేరుతున్నట్లు ప్రకటించుకున్నాడని ఎద్దేవా చేశారు. దీనికి ఎమ్మెల్యే సమర్థించి చిల్లరగాళ్లను సంకనెక్కించుకుని ఓ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరుతున్నట్లు మీడియాలో ప్రకటించుకోవడం సిగ్గుమాలిన పని ఇంకొకటి లేదని విమర్శించారు. గతంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన వాళ్లకే మళ్ళీ బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు అదే కార్యకర్తలకు మళ్లీమళ్లీ గులాబీ కండువా కప్పిన దౌర్భాగ్య పరిస్థితి ఇంకొకటి ఉండదని వ్యంగ్యంగా అన్నారు. ఎమ్మెల్యేకు ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి పట్టడం ఆలోచించదగ్గ విషయమని అన్నారు. ఎమ్మెల్యే కృష్ణారావు ఆటలు సాగనీయకుండా అడుగడుగునా అడ్డుపడుతూ, అమాయక ప్రజలను మేల్కొలిపే కార్యక్రమాలను చేపడతామన్నారు. కార్పొరేటర్లు వెంటేసుకుని బొందల గడ్డలు తిరుగుతున్న ఎమ్మెల్యేకు...రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి కార్పొరేటర్లను బొంద పెట్టే పరిస్థితి వస్తుంది కాచుకో అంటూ సవాల్ విసిరారు. నియోజకవర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుండగా..బి.ఆర్.ఎస్ నాయకులు జీర్ణించు కోలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి నిధులు సరిపోతలేవని సాకు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా కాపాడుకుంటాం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 24:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 453, 454లోని చిన్న చెల్క భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటూ ఏర్పాటు చేసిన బోర్డులతో తీవ్ర గందరగోళానికి గురైన రైతులు దుండిగల్ లోని వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై రైతులు సాగు చేసుకునే భూమిలో ప్రభుత్వం బోర్డులు ఏర్పాటు చేయడంపై అధికారులతో చర్చిస్తామని, ఏ ఒక్క రైతు కూడా అన్యాయం జరగకుండా కాపాడుకుంటామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితం సాగు కోసం నిరుపేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం చూస్తోందని, ఈ 453, 454 సర్వే నెంబర్లలోని రైతులల్లో ఏ ఒక్కరికి అన్యాయంజరగకుండాకాపాడుకుంటామని అన్నారు. రైతుల భూములను చట్టపరంగా రక్షించుకుందామని, రైతుల భూముల పరిరక్షణలో రాజకీయాలకతీతంగా పోరాడేందుకు తాను సిద్ధమన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్లు, రైతులతో కలిసి దుండిగల్ ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే తహసిల్దార్ తో సమస్య తీవ్రతపై చర్చించారు.బిరైతులకు పూర్తిస్థాయి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలి : ఎమ్మార్వో ను ఆదేశించిన ఎమ్మెల్యే





కెపి.వివేకానంద్,దుండిగల్ గ్రామంలోని సర్వేనెంబర్ 453, 454 లలోని భూములు, రైతులకు సంబంధించిన వివరాలను పూర్తిగా సేకరించి ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైతే ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, శంభీపూర్ కృష్ణ, జక్కుల విజయ శ్రీనివాస్, ఆనంద్, మాజీ ఎంపిటీసీ బండారి మహేష్, వెంకటేష్, నాయకులు వీరాస్వామి, కె.వెంకట్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి







**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 24(నవభూమి ప్రతినిధి)** అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఈ జంట సర్కిల్ లో జరిగిన ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. సోమవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి లో కుత్బుల్లాపూర్ లోని చంద్ర సాయినగర్ లో అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలనీ కమీషనర్ నర్సింహ ను కలిసి శోభా గౌడ్ ఫిర్యాదు చేశారు.సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యలక్ష్మి కాలనీలోప్లాటు నెంబర్ 96లోఅక్రమనిర్మాణాలను కూల్చి వేయాలనీ శ్రీధర్ , నర్సింహ కలిసి కమీషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు.గిరినగర్ లో రోడ్డు లు, డ్రైనేజీ మరమ్మతులు చేపట్టాలని కమీషనర్ కు సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. గాజులరామరం సర్కిల్ లో జరిగిన ప్రజావాణి లో మహాదేవ పురం లో అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలనీ ఫిర్యాదు చేశారు.ఇంజనీరింగ్ తదితర సమస్య లోనై ఫిర్యాదు చేశారు

# ఫ్యాబ్రికేషన్ కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకులు రవిసింగ్



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 24:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని సూరారం ఇండస్ట్రీ ఏరియాలో భాష ఖాన్ ఫ్యాబ్రికేషన్ లో ప్రవీణ్, అనే కార్మికుడు ఫ్యాబ్రికేషన్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ భాష ఖాన్ దగ్గర చేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల కార్మికుడు ప్రవీణ్ కు రావలసిన వేత్తనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది... మొత్తం రావాల్సిన వేతనం 25,000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ ఎండి. భాష ఖాన్ ను ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు ప్రవీణ్, తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్.. హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ ఎండి. భాష తో పలుమార్లు చర్చించి కార్మికుడికి మొత్తం రావాల్సిన వేతనం వేతనం, 25,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... ఫ్యాబ్రికేషన్ కార్మికుడు ప్రవీణ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని

## సీఎంకు నివేదన: రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య





**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 24 :** రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి కమిషన్ తరపున నివేదిక అందజేస్తామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.సోమవారంనాడు బహుజన ఫ్రంట్ ( డిబిఎఫ్ ) అధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ విద్య పరిరక్షణకు ఉద్యమించాలని పిలు పునిచ్చారయ.డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ ద్వారా విద్యా హక్కు కల్పించకపొతె దళితులు చదువుకు దూరమయ్యావారన్నారు.ప్రొఫెసర్ కె.లక్ష్మినారయణ మాట్లాడుతు మనువాద భావాజాలంవల్ల నె విద్యకు బడ్జెట్ కేటాయించకుండా దళితులను విద్యకయ దూరం చేసె కుట్ర చెస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది వేల పాఠశాలలను మూసివేతకు వ్యతిరేకంగా పొరాడాలన్నారు. యంవి పౌండేషన్ జాతీయ కార్యదర్శి ఆర్.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హమి ప్రకారం 15 శాతం బడ్జెట్ కేటాయించాలన్నారు.నాణ్యమైన విద్యను అందించాలన్నారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి



విస్మరించిందన్నారు 24- 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులు కేటాయించి తమ హామీని తామే తుంగలో తొక్కిందన్నారు రానున్న బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు సాగిస్తున్నారని చెప్పారు .అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బడులు పాడుబడ్డాయన్నారు. 27శాతం బాలికలకు మూత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక స్పష్టంగా పేర్కొన్నాదన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అబ్ స్ట్రాక్ నివేదిక ప్రకారం 11.95 శాతం పిల్లలు డ్రాప్ అవుట్ గా మారి బడి బయట ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అంతర్జాతీయ మోడల్ స్కూల్ లను ప్రతి మండల కేంద్రంలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గురుకులాలకు, సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్
- మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం ముందు జర్నలిస్టుల నిరసన ప్రదర్శన





**మేడ్చల్ ఫిబ్రవరి 24(నవభూమి బ్యూరో)** జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగాసోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయి. అనేక ఓడిదుడుకుల మధ్య వృత్తిబాధ్యతలు నిర్వహిస్తున్నారని, చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడేషన్, హెల్త్ కార్డులివ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయి. ఈనేపథ్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా కోశాధికారి బెలిదే అశోక్ మాట్లాడుతూ ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలి. జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలని కోరారు.కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి జి రోజా రాణి మాట్లాడుతూ మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని, మహిళా జర్నలిస్టులకు భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అనంతరం మేడ్చల్ జిల్లా అదరపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పటేల్ నరసింహ యాదవ్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు గడ్డమీద అశోక్, మల్కాజిగిరి అధ్యక్షులు పబ్బు మల్లేష్ గౌడ్, ఉప్పల్ అధ్యక్షులు గంజి కృష్ణ, కూకట్‌పల్లి నాయకులు కట్టెల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా లోని అన్ని నియోజకవర్గాల నుంచి జర్నలిస్టులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు

# జిల్లా మాల మహానాడు అధ్యక్షులుగా ఎన్నికైన పూల రవీందర్

**రుద్రంపూర్ ఫిబ్రవరి 24 నవభూమి:** మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ఎర్రమల రాములు సూచనల మేరకు అల్లాడి పాల్ రాజు నాయకత్వంలో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గంలోని, సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద గల సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీస్ నందు మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో జిల్లాలో ఉన్నటువంటి ఐదు నియోజకవర్గాలు 22 మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఈ సమావేశానికి హాజరై, జిల్లాలో ఉధృతంగా మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తున్నటువంటి, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎనలేని పోరాటం చేస్తున్నటువంటి, మాలల అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తున్నటువంటి పూల రవీందర్ ని ఏకధాటిగా ఏకగ్రీవంగా రెండవసారి జిల్లా అధ్యక్షులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ ప్రతిపాదించగా సీనియర్ మాల మహానాడు నాయకులు కొప్పురి నవతన్ బలపరచగా, ఐదు నియోజకవర్గాల అధ్యక్ష, కార్యదర్శులు మద్దతు తెలుపగా జిల్లా కార్యవర్గ సమావేశానికి వచ్చినటువంటి ముఖ్య నాయకులు..

## స్క్రాప్ గౌడౌన్‌లో అగ్ని ప్రమాదం - కోటి రూపాయల ఆస్తి నష్టం



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 24:(నవభూమి ప్రతినిధి)** పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి మైసమ్మగూడ లోని ఒక స్క్రాప్ గోడౌన్ లో అగ్నిప్రమాదం జరిగింది. భారీగా ఎగిసిపడుతున్న మంటలు. సంఘటన స్థానానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది రెండు ఫైరింజన్లతో మంటలను అదుపు చేస్తున్నారు. అగ్నిప్రమాదం దాటికి ,దట్టమైన పొగలు రావడంతో భయభ్రాంతులకు గురవుతున్న స్థానికులు. స్క్రాప్ గోడౌన్ లో2 గంటల తర్వాత అదుపులోకి వచ్చిన మంటలు. సుమారు కోటి రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు భావిస్తున్న పోలీసులు కేసు నమోదు

## సర్వ మతసారమే మానవ జీవన విధానం

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 24 (నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి. పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్ద నూతనంగా నిర్మించనున్న మస్జిద్ ఈ మహబూబున్నీసా బేగం మెహబూబా అఖ్తరి మస్జిద్ కు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. సర్వమత సారమే మానవ జీవన విధానమన్నారు. అల్లా దయతో నిర్మాణం త్వరగా పూర్తి కావాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి క్రిష్ణ, మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, శంభీపూర్ కృష్ణ, జక్కుల విజయ శ్రీనివాస్, ఆనంద్, మాజీ ఎంపిటీసీ బండారి మహేష్, వెంకటేష్, మైనార్టీ నాయకులు మహమ్మద్ అలీ నాయర్, చర్చి గాగిల్లాపూర్ బిఆర్ఎస్ మైనారిటీ ప్రెసిడెంట్ రాహాత్ అలీ, మేడ్చల్ మల్కాజ్గిరి ఉర్దూ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ మహమ్మద్ నసీరుద్దీన్ ఖాద్రీ, ఖాజీ మహమ్మద్ అబ్దుల్ రషీద్, నాయకులు షేక్ గౌస్, మహమ్మద్ చాంద్ భాషా, శంషుద్దీన్, మహమ్మద్ జాకీర్, మహమ్మద్ ఇనాయత్ అలీ పాల్గొన్నారు







## బిఆర్ఎస్ ప్రభుత్వం అండతో
# ప్రభుత్వ భూమికి స్కెచ్: ఆకుల సతీష్

- 1200 గజాల నిర్మాణంలో ఎకరం పైచిలుకు ప్రభుత్వం భూమిని ఆ ప్రోచ్ రోడ్డుగా చూపించిన బడా కాంట్రాక్టర్లు
- సర్వే నెంబర్ 23లో సర్వే చేసి,అందులో నిర్మించిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి








**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 24:(నవభూమి బ్యూరో )** సర్వేనెంబర్ 23లో దర్జాగా 1200 గజాలు నిర్మాణంలో ఎకరం పైచిలు కు అప్రోచ్ రోడ్డుగా చూపించుకున్న బడా కన్స్ట్రక్షన్. ప్రభుత్వ భూమి ఆక్రమణ అక్రమ అనుమతులు అప్రోచ్ రోడ్డు కోసం సహకరించిన టిఆర్ఎస్ లో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే సర్వే నెంబర్ 23 ప్రభుత్వం భూమి లో ట్రాఫిక్ డిసిపి కార్యాలయం నిర్మించిన కేటీఆర్ ఒత్తిడి మేరకు కూల్చివేసిన అధికారులు సర్వేనెంబర్ 23లో ప్రభుత్వ భూమి ఆక్రమణ అక్రమ నిర్మాణాలు అప్రోచ్రోడ్డుచూపించుకోవడంపై సర్వే చేసి చర్యలు తీసుకోవాలి.సర్వేనెంబర్ 23లో ప్రభుత్వ భూమి ఆక్రమణపై సమగ్ర విచారణజరిపిచర్యలుతీసుకోవాలి. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో పెట్ భాషర్బాద్, సర్వే నెంబర్ 23 ప్రభుత్వ భూమి 1200 గజాలు ఆక్రమించుకొని మైస కన్స్ట్రక్షన్ అక్రమ అనుమతులు నిర్మాణం ప్రభుత్వ భూమినీ అప్రోచ్ రోడ్డుగా చూపించుకొని నిబంధనలకు విరుద్ధంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో పెద్దలు సాకారంతో అక్రమ అనుమతులు నిర్మాణంపై సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. సందర్భంగాఆకలసతీష్మాట్లాడు తూకుత్బుల్లాపూర్ మండలం, పెట్ బషీర్ బాద్ గ్రామంలో సర్వేనెంబర్ 23 నందు ప్రభుత్వ భూమి 5.25 ఎకరాల ప్రభుత్వ భూమి కలదు. ఈ ప్రభుత్వ భూమి నందు కొంత భూమి ప్రవేట్ స్కూల్ కి మరియు %చీజూ% కాలనీ పార్కు మరియు కొన్ని హౌసెస్ మరియు హాస్పటల్ వారు కొంత ఆక్రమించుకొని గతంలో నిర్మాణాలు చేసుకోవడం జరిగింది. కానీ మైసా కాడల్ కన్స్ట్రక్షన్ వారు సర్వే నెంబర్ 12,24 నందు ప్రైవేటు భూమి అని చూపిస్తూ, ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ భూమి 23 నందు కొంత ఆక్రమించుకొని, 24 లో చూపిస్తూ జిహెచ్ఎంసి నుంచి 10 అంతస్తుల నిర్మాణానికి అనుమతులు (1/%జ%2 5/03336/2020) పొందడం జరిగింది. అంతేకాకుండా మైస కన్స్ట్రక్షన్ కు అప్రోచ్ రోడ్ లేకపోవడం వల్ల సర్వే నెంబర్23 ప్రభుత్వ భూమిలో నుంచి రోడ్డుగా చూపించుకొని అనుమతులు పొందడమే కాకుండా, బీటీ రోడ్డు కూడా దర్జాగా వేసుకోవడం జరిగింది. అంతేకాకుండా23 జనవరి 2023 అప్పటి ట్రాఫిక్ డిసిపి కార్యాలయం కోసం సర్వేనెంబర్ 23 నందు ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారలు కార్యాలయం నిర్మాణం కోసం స్థలం కేటాయించగా, టిఆర్ఎస్ ప్రభుత్వం ఓ మంత్రి నిర్మాణ సంస్థ కాబట్టి, డీసీపీ కార్యాలయం నిర్మించిన వారంలోనే కూల్చి వేయించడం జరిగింది. అంతేకాకుండా ఇప్పటికి కూడా మైస కన్స్ట్రక్షన్ అప్రోచ్ రోడ్డుగా చూపించుకున్నా స్థలంలో ట్రాఫిక్ పోలీసుల వాహనాలు కనిపిస్తున్నాయి. ఈ విధంగా ప్రభుత్వ భూముల్లో నుంచి మైస కన్స్ట్రక్షన్ అప్రోచ్ రోడ్డుగా చూపించు కోవడమే కాకుండా మరియు దాదాపు 1200 గజాలు ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని, నిర్మాణా అనుమతులు పొంది నిర్మాణం జరుపుతున్నారు కావున, తక్షణమే సర్వే నెంబర్ 23లో మైస కన్స్ట్రక్షన్ ఆక్రమించుకున్న స్థలం గుర్తించడం కోసం %ణ×% సర్వే చేయాలని సర్వేనెంబర్ 23 నందు ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అప్రోచ్ రోడ్డుగా చూపించుకున్నా మైస కన్స్ట్రక్షన్ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని అంతే కాకుండా మొత్తం సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించి గతంలో ట్రాఫిక్ కార్యాలయం మరియు అవసరాల కోసం కేటాయించిన స్థలం వారికే చెందే విధంగా చర్యలు తీసుకోవాలని మరియు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమా అనుమతులు పొందిన మైస కన్స్ట్రక్షన్ కంపెనీపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మరియు ప్రభుత్వ భూమిని కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అమలేశ్వరి,అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, పాండు పాల్గొన్నారు

## ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ కవితకు
# బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, నవభూమి ప్రతినిధి-** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాలలో పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు గాను సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరగా బీఆర్ఎస్ శ్రేణులు పలుచోట్ల ఆపి ఘన స్వాగతం పలికారు.ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీలు కవిత,సత్యవతి రాథోడ్,మాజీ ఎంపీ మాలోతు కవిత తదితర ప్రముఖులతో కలిసి పర్యటనకు బయలుదేరగా మొదట చౌటుప్పల్ మండలం ఖైరతాపూర్ వద్ద పార్టీ నాయకులు స్వాగతం చెప్పారు.అక్కడ వారు అల్పాహారం తీసుకుని తిరిగి బయలుదేరగా శాలిగౌరారం మండలం పెర్క కొండారం వద్ద బీఆర్ఎస్ విద్యార్థి,యువజన విభాగం నాయకులు పుష్పగుచ్ఛాలిచ్చి వారికి స్వాగతం పలికారు.ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీలు కవిత, సత్యవతి, మాజీ ఎంపీ కవితలకు సూర్యాపేట జిల్లా మద్దిరాల వద్ద మాజీ మంత్రి రెడ్యానాయక్ ఆధ్వర్యాన బీఆర్ఎస్ శ్రేణులు స్వాగతం చెప్పారు.మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రామానుజపురం సమీపాన ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు నాయకత్వంలో మహిళలు హారతి పట్టి ఎమ్మెల్సీ కవితకు ఆత్మీయ స్వాగతం పలికారు, పార్టీ నాయకులు గజమాల, శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత ఎంపీ రవిచంద్ర, శాసనమండలి సభ్యులు రవీందర్ రావు, సత్యవతి, మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ కవితలతో కలిసి రెండు మొక్కలు నాటారు.అటుతర్వాత కల్వకుంట్ల కవిత ఆర్థిక సహాయంతో రామానుజపురంలో చిరకాల అభిమాని చిర్రా సతీష్ ఏర్పాటు చేసిన ఇంటర్ నెట్,జీరాక్స్ సెంటర్ ను ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీలు రవీందర్ రావు,సత్యవతి, మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ కవిత, మహబూబాబాద్ జేడ్పీ మాజీ ఛైర్ పర్సన్ ఆంగోతు బింధులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రామానుజపురం వాసులు ఎమ్మెల్సీ కవిత, ఎంపీ రవిచంద్ర తదితర ప్రముఖులకు పెద్ద పెట్టున నినాదాలిస్తూ ఘన స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.